## అ(న్ని)ప్నానే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మిగనూరు రెవిన్యూ కార్యాలయం, మునిసిపాలిటీ, రక్షణ శాఖ కార్యాలయాల్లో ఏ పనిచేపట్టాలన్నా సదరు ప్రజాప్రతినిధికి తెలియకపోయినా పర్వాలేదు..ఆ అప్నా నాయకుడి అనుమతులుండాల్సిందే నంటా..? ఏ అధికారి బదిలీకైనా ఆ అప్నా నాయకుడి ఆమోదం తప్పనిసరంటా. నియోజకవర్గ పరిధిలోని కొంతమంది అధికారులను గుప్పెట్లో పెట్టుకుని ఆ షాడో నాయకుడు ఆడిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయా శాఖల ఉన్నతాధికారులు సైతం ఏ పనులకు వెళ్లినా అన్నను కలసి వచ్చారా..? అన్న ప్రశ్నలు సందిస్తున్నట్లు స్వంత పార్టీలోనే గుసగుసలాడుతున్నారు. ఓవైపు పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరున్నా సదరు షాడో నాయకుడి కారణంగా ఇక్కడ ప్రతిపక్షాలు జోరు పెంచుకోగలుగుతున్నాయి. ఇదే ఒరవడి ముందుకు సాగితే ఇక్కడ కూటమికి..ఓటమి తప్పదన్న భయం సీనియర్ నాయకుల్లో ఏర్పడింది. మరి ప్రజాప్రతినిధి ఆ అప్నా నాయకుడిని ఉంచుకుంటారో..? ఊడగొడుతారో వేచి చూడాల్సిందే మరి.!

**-భూ దందా..! :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ భూముల్లో అక్రమ లేఔట్ల నుండి దాదాపు కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు రంగం సిద్దం చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇప్పిస్తామని డబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా గతంలో ఉన్న మరుగు దొడ్ల మావేనంటూ కబ్జా ప్రయత్నాలు చేయడమే కాకుండా, వేరే సర్వే నెంబర్లు వేసి స్మశాన వాటిక లో స్థలాలు చూపించి పేదలను మోసం చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ దందాలో అధికార, ప్రతి పక్ష పార్టీల నాయకులు భాగస్వాములుగా ఉంటే.. అధికార పార్టీ లో ఆ అప్నా నాయకుడే అంతా తానై నడిపించారనే ఆరోపణలు ఉన్నాయి.

**- మట్టి, ఇసుక మాఫీయాతో డీల్ కుదిరిందా.? :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత కొన్ని నెలల క్రితం మట్టి, ఇసుక, ఎర్రమట్టి మాఫియాతో పెద్ద ఎత్తున ఆ అప్నా నాయకుడికి డీల్ కుదిరిందనే చర్చ జోరుగా సాగింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే నాగలదిన్నె తుంగభద్ర నది నుండి కాక రాత్రి సమయంలో వంకల నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకు తరలించే దందా మొదలైందని ప్రతిపక్షనాయకులు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక ప్రవేశపెట్టిన తర్వాత మన ప్రాంతానికి గుడి క ంబాలి వద్ద రీచ్ని ఇసుక తవ్వకానికి ఇచ్చారు. అక్కడ లోడింగ్ చార్జీలు చెల్లించినా ఎమ్మిగనూరుకు వచ్చేసరికి ఇసుక ధర గత ప్రభుత్వంలో ఉన్నట్టే ఉండేదని ధర మాత్రం ఏమాత్రం తగ్గలేదు. అదేవిధంగా ఇటుక బట్టీల కోసం హలహర్వి చెరువు నుండి మట్టిని తరలించే విషయంలో దాదాపు లక్షల రూపాయలు ముడుపులు చెల్లించుకున్నట్లు విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జిల్లా అధికారులు స్పందించి మట్టి తరలించుకున్న ఇటుక బట్టీలపై కేసులు నమోదు చేయడం జరిగింది.

**-ఒప్పంద ఉద్యోగులపై షాడో నాయకుడు వల..! :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు వందల సంఖ్యలో ఒప్పంద ఉగ్యోగులు వివిధ శాఖల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. వీరు గత ప్రభుత్వాలలో ఎంతో కొంత నాయకులకు ఖర్చు పెట్టుకుని పనిలోకి చేరిన వారే. పొట్టకూటి కోసం ఉద్యోగాలు చేస్తూ వచ్చిన ప్రతి నాయకుడికి అనుకూలంగా పనిచేయాల్సిఉంది. లేదంటే బదిలీ పై సాగనంపడం జరుగుతుంది. ప్రభుత్వం కార్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు వెళ్లిపోవాలని లేదా ఒక్కొక్కరు లక్షల రూపాయలు ఇవ్వాలని ఒప్పంద ఉద్యోగులపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు ఇవ్వడానికి బేరాలు కుదుర్చుకోగా మరి కొందరు ఇవ్వలేని పరిస్థితిలో బదిలీపై వెళ్లిపోయిన సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి. మొత్తానికి ఒప్పంద ఉద్యోగుల నుండి దాదాపు కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం.

**-వదిలేస్తారా..?వాటా ఇస్తారా..? :** ఇటీవల కూటమి అధిష్టాన అధినేత సొంత పార్టీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. ఇసుక, మద్యం దుకాణల విషయంలో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. అయినా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అప్నా నాయకుడు ఏమాత్రం మారలేదు. దుకాణాలు దక్కించుకున్నవారిని వదిలేస్తారా..?వాటా ఇస్తారా..?అంటూ బెదిరింపులకు దిగినట్లు సమాచారం. నూతన మద్యం పాలసీ ద్వారా లాటరీలో దుకాణాలు దక్కించుకోవడం జరిగింది. అయితే అప్నా నాయకుడి నమ్మి కొంతమంది దరఖాస్తులు వేయడం జరిగింది. అయితే అప్నాకు చెందిన వ్యక్తులకు మద్యం దుకాణాలు రాకపోవడంతో మద్యం దుకాణాలు దక్కించుకున్న వారిని బెదిరింపులకు గురి చేసి మద్యం దుకాణాలు దక్కించుకోవాలని చూశాడు. మద్యం దుకాణా దారులు ఎదురు తిరగడంతో వెనక్కి జంకి వారితో వాటా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం.

**-న్యూఇయర్ వేడుకల్లో అప్నాదే జోష్..! :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధికి శుభాకాంక్షలు తెలపడంలో తప్పులేదు..కాని అప్నా నాయకుడిని కూడ ప్రజా ప్రతినిధితో పోల్చుతూ ఆయనకు కూడ గజమాలలు, కేక్ కటింగ్లతో సంబరాలు జోష్ అందుకోవడంతో ప్రతిపక్ష పార్టీలో ప్రజాప్రతినిధి ఆయన..ఈ అప్నా నాయకుడా..? అన్నది చర్చగా మారింది. రెవిన్యూ సేవలు వదిలేసి రెవిన్యూ శాఖాధి కారులతో పాటు సిబ్బంది సైతం గటలు తరబడి ఇంటి దగ్గర సమయం కేటాయించి అప్నా నాయకుడికి పూలమాలతో సత్కరించి, కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకోవడంతో అప్నా నాయకుడి గుప్పెట్లో రెవిన్యూ శాఖ ఉందనే నిజం ఫోటో ద్వారా బట్టబయలైంది. ఇలా గుట్టుచప్పుడుగా ఆయా శాఖాధికారులు అప్నా నాయకుడి ఇంటికి వచ్చి ఫోటోలు బయటకు రాకుండా న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. అదేవిధంగా కొంతమంది వైసిపి నాయకులు కూడ ఈ నాయకుడితో సంబరాలు చేసుకున్నట్లు సమాచారం.

## ఇంటర్ విద్యార్థులకు.. సాపాటు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

అందివ్వనున్నారు. పాఠశాల మెనూ ప్రకారం చూస్తే కళాశాలల్లో మెనూ ఇలా ఉంటుంది

**సోమవారం:** ఉడికించిన గ్రుడ్డు, వెజిటేబుల్ పలావ్, కోడిగ్రుడ్డు కూర, వేరుశనగ చిక్కీ..

**మంగళవారం:** ఉదయం రాగిజావ,మధ్యాహ్నం పులిహోరా,దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగ్రుడ్డు..

**బుధవారం:** వెజిటేబుల్ అన్నం, ఆలు కూర్మ, ఉడికించిన గ్రుడ్డు, వేరుశనగ చిక్కి..

**గురువారం:** ఉదయం రాగిజావ, మధ్యాహ్నం సాంబార్ బాత్, లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించిన కోడిగ్రుడ్డు.. **శుక్రవారం:** అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగ్రుడ్డు, వేరుశనగ చిక్కీ..

**శనివారం:** ఉదయం రాగిజావ, మధ్యాహ్నం ఆకుకూరతో చేసిన అన్నం, పప్పుచారు, స్వీటు పొంగల్ అందివ్వనున్నారు..

**ప్లేట్లు కోసం విద్యార్థులు ఎదురు చూపులు:** శనివారం నుంచి ప్రయోగాత్మకంగా అమలు కానున్న ఇంటర్ విద్యార్థుల భోజన పథకానికి అవసరమైన ప్లేట్లు కళాశాలలు సుంకేసులనుంచే కొనుగోలు చేయాల్సి ఉంది..కానీ నిదులు లభ్యత లేని కళాశాలలు ఇప్పటికే దాతలపై ఆధారపడుతున్నాయి.. ఉండి భోజనం తినేందుకవసరమైన ప్లేట్లు కోసం ఇంటర్ విద్యార్థులు ఎదురుచూస్తున్నారు..ఇక భోజన ప్లేట్లను దాతలు అందించకపోతే విద్యార్థులు భోజనంఎలా తినాలో తెలియని పరిస్థితి నెలకొంది.. అయితే ఈ విషయాన్ని గమనించి ప్రజా ప్రతినిధులు లేక స్వచ్ఛంద సంస్థలు ప్లేట్లను అందించేదిశగా ముందుకు రావాల్సి ఉంది..

## ఏపి సిఎం చంద్రబాబునాయుడును కలిసిన బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు

**వెల్దుర్తి,జనవరి3,ప్రభాతవార్త** ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సిఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి,జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.సిఎంకు వారు



పూలబొకె అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వెల్దుర్తి మండల అభివృద్ధికి సహకరించాలని సుబ్బరాయుడు సిఎంను కోరారు.పార్టీ పరిస్థితులపై సిఎం ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

**- విషాదంలో ఆ కుటుంబం..**



**వెల్దుర్తి,జనవరి3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కమ్మరి తిమ్మయ్య,చిట్టెమ్మల పెద్దకుమారుడు కమ్మరి రంగాచారి(21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకొని మరణించాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.పదోతరగతి వరకు చదువుకున్న యువకుడు రంగాచారి కారెపెంటర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి తిమ్మయ్య వద్దే పనులు చేసుకుంటూ చేదోడు వాదోడుగా ఉండేవాడు.అయితే ఇతనికి గత 2 సంవత్సరాలుగా ఆరోగ్యం సరిగాలేక పోవడంతో పలువైద్యుల వద్దకు చూయించారు.అయినను ఇతను అప్పుడప్పుడు కడుపునొప్పితో బాధపడుతూ ఒంటరిగా ఉండేవాడు.ఇబ్బంది పడుతున్న సమయంలో తాము చికిత్స చేయించావాళ్లమని ఆ యువకుడు తండ్రి తిమ్మయ్య ఫిర్యాదులో తెలిపారు.ఈనెల2న రాత్రి 9గంటల సమయంలో ఇంట్లో ఉన్న సూపర్వాస్మల్ అనే దాన్ని తాగి నేను చనిపోతున్నానని తమతో చెప్పగా తాము వెంటనే వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మేనమామ గంగాధర్,తన భార్య చిట్టెమ్మ,అవ్వ కళావతితో కలిసి వెళ్లామన్నారు.అక్కడ వైద్యులు చికిత్స చేసి మెరుగైన వైద్యంకై కర్నూలుకు వెళ్లమనగా తాము కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో వెళ్లామన్నారు.అక్కడి వైద్యులు తమ కుమారుడుకు వైద్యసేవలు చేశారు.వైద్యచికిత్సలు పొందుతున్న తమ కుమారుడు కోలుకోలేక శుక్రవారం మృతిచెందాడు.తమ కుమారుని మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదన్నారు.తమ కుమారుడు కడుపునొప్పి తాళలేక ఈ అఘాయిత్యం చేసుకున్నాడని వెల్దుర్తి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వీరి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ఆ కుటుంబం అందరితో మంచిగా ఉండి పలకరించే కుటుంబం కావడంతో పట్టణ ప్రజలు,వారి బంధువులు ఎక్కువ సంఖ్యలో వారి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు.దీంతో ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి

**- జనసేన ఆలూరు ఇన్చార్జ్ వెంకప్ప**

**ఆలూరు రూరల్, జనవరి3, ప్రభాతవార్త:** పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందే విధంగా విధులు నిర్వహించాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకప్ప ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆలూరు ప్రభుత్వాసుప్రతిని ఆయన సందర్శించారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో రోగులకు సరైన వసతులు కల్పించలేదని విమర్శించారు. అలాగే ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన భవనాలు, మిషనరీలను ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. వివిధ గ్రామాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తుంటారని అలాంటప్పుడు ఎందుకోసం నూతన భవనాలను ప్రారంభించలేదని ఆయన అన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి భవనాలు ప్రారంభించేలా చూస్తామని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందుతుందా అనే విషయాలతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన క్యాలెండర్ విడుదల

**కర్నూలు హాస్పిటల్, జనవరి 3, ప్రభాతవార్త:**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వారి 2025 నూతన క్యాలెండర్ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అవిస్కరించారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటుందని అలాగే ప్రతి సమస్య పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని ఎటువంటి అవసరం ఉన్నా నిర్మోహాటంగా తనను కలిసి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించినందుకు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు శాఖ అధ్యక్షులు బాలు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్రిక్తతల మధ్య పాల సొసైటి ఎన్నికలు వాయిదా

**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని చిన్నవంగలి గ్రామంలో పాల ఉత్పత్తి సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలు ఉద్రిక్తతల నడుమ ఎన్నికల అధికారులు వాయిదా వేశారు. ఎన్నికలు జరిపే క్రమంలో సహకార సంఘం వద్ద టిడిపి వైసీపీ నాయకులు ఇరువర్గాలు నామినేషన్ వేసే క్రమంలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఎన్నికలకు ఆళ్లగడ్డ రూరల్ సిఐ కంబగిరి రాముడు, కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ హరిప్రసాద్, స్పెషల్ పార్టీ పోలీసులు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఒకానొక దశలో సిఐ కంబరిగి రాముడు వైసీపీకి మద్దతు పలుకుతున్నారనే కారణంతో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి నాయకులకు, పోలీసులకు తోపులాటలు జరిగాయి. నాయకుల చొక్కాలు చిరిగిపోవడంతో సిఐ డౌన్ డౌన్ అంటూ ధర్నా చేయడం జరిగింది. చివరికి పోలీసులు నచ్చజెప్పి వాదోపవాదాలు సద్దుమణిగే విధంగా చేశారు. సహకార సంఘానికి 85 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉండగా ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఉదయం 10 గంటల నుండి నామినేషన్ స్వీకారం మొదలు పెట్టారు. తీర వైసీపీ, టిడిపి మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకోవడంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఎన్నికలు వాయిదా వేయడం జరిగింది. తిరిగి ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

## కాంట్రాక్టు ప్రాతిపదికన ఫార్మసిస్టు ఉద్యోగాల భర్తీ

**కర్నూలు హాస్పిటల్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప జోన్-4 వారి పరిధిలో 15 ఫార్మసిస్టు ఉద్యోగాలను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారులు పేర్కొన్నారు. వివరాలకు హెచ్టిటిపిః//సిఎఫ్డబ్ల్యు.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్సైట్ నందు ఉంచడమైంది. అభ్యర్థులు దరఖాస్తులను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని భర్తీచేసిన ధరఖాస్తులతో పాటు నిర్ధేశించిన ధరఖాస్తు రుసుం మరియు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి 04-01-2025 నుండి 17-01-2025 సాయంత్రం 5 గంటలలోపు ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప నందు అందజేయాల్సిందిగా కోరారు. గడువు తరువాత వచ్చిన ధరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు.

## వైసీపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా షేక్ మహమ్మద్ గౌస్

**కొత్తపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా వైసీపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని శివపురం గ్రామానికిచెందిన షేక్ మహమ్మద్ గౌస్ను ఎన్నిక చేస్తు పార్టీ కార్యాలయం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లాకార్యదర్శిగా ఎంపికైన మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.

## భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

**గోనెగండ్ల జనవరి 3 ప్రభాతవార్త**

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్దార్ కుమారస్వామి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఎస్ లింగందిన్నెలోని రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలలో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు హాజరయ్యారు.గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు.మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామ పెద్దలు.రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సీజనల్ పనుల గుర్తింపుకు చర్యలు

**గోనెగండ్ల జనవరి 3 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పనులకు గాను 2025-26 సంవత్సరంలో జరుగు పనులను గుర్తించేందుకు గాను మ్యాప్ను తయారు చేసి పరిశీలిస్తున్నట్లు మేజర్ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్,టీఏ ఫారుక్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని చెత్త సందప కేంద్రం వద్ద ఉపాధిహామీ పనులకు గాను ఏడాది ఎన్ని పనులు గుర్తించాలి ఏప్రాంతంలో పనులు చేపట్టాలి,ఆ పనులను ఏ నెలలో ఎంత మంది కూలీలు హాజరవుతారు,అనే విషయంను తెలిపే మ్యాప్ను టీఏ ఫారుక్ ఏర్పాటు చేశారు.ఈ మ్యాప్ ను అధికారులు పరిశీలించారు.ఈ ఏడాది మండల వ్యాప్తంగా ఏ నెలలో ఎన్నిపనులు చేపట్టాలో చర్చించారు.ఈ కార్యక్రమంలో వలి,సలాం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణాల తనిఖీలు

**కొత్తపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వేసిన రోడ్డు నిర్మాణాలను శుక్రవారం క్వాలిటి కంట్రోల్ అధికారి గంగాద్రి సామాజిక తనిఖీశాఖ డిఆర్పీ మణికంఠలు తనిఖీ చేశారు ముందుగా జగనన్న కాలనీలోని గ్రావెల్ రోడ్లను తనిఖీచేసి ఉపాధి హామి పథకంలో భాగంగా నిర్మించిన మెయిన్రోడ్డులోని సిసిరోడ్డును తనిఖీచేసి కొలతలు తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలో నిర్మాణం జరుగుతున్న రోడ్లను పక్కా కొలతలతో నిర్మించారా లేదా అని ఆరాతీశామన్నారు. తదుపరి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతామని కొలతల అధారంగా తదుపరి చర్యలు ఉన్నతాధికారులు తీసుకుంటారని తెలిపారు. అనంతరం నూతనంగా రైతులు నిర్మించుకుంటున్న గొర్రెల షెడ్డను తనిఖీచేసి కొలతలు తీశామన్నారు.ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కల్యాణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** దేశంలో విద్యా వికాసానికి పునాదులు వేస్తు స్త్రీ విద్యా విప్లవాన్ని ప్రారంభించిన సామాజిక సంఘ సంస్కర్త, భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఐడికె శాస్త్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, అదేవిధంగా 17వ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త చంద్రకల ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలామాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రకల మాట్లాడుతూ పూలే దంపతులు అన్నివర్గాల బాలికలకు విద్యాలయాలు ప్రారంభించి వారి రక్షణ కోసం ఒక ఆశ్రయాన్ని ప్రారంభించి విద్యను అందించారన్నారు. బ్రహ్మణ స్త్రీలకు భర్తచనిపోతే భార్యలకు శిరోమండనం చేసే అచారాన్ని సావిత్రిబాయి పూలే వ్యతిరేకించారన్నారు. నిరాడంబరమైన వస్త్రధారణ చేతిలో పుస్తకం మొఖంలో చిరునవ్వు ఆమె వ్యక్తిత్వం అన్నారు. ఉపాధ్యాయురాలుగా మారి మహిళలు విద్య అందించారన్నారు. దేశంలో ఉపాధ్యాయులందరికి ఆమె ఒకమార్గదర్శకం అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పలు పాఠశాలలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కరిస్తామ్

**క్రిష్ణగిరి,జనవరి3,ప్రభాతవార్త :** భూసమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం మండల పరిదిలోని సోత్రం ఎర్రగుడి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా భూతగాదాలు,సర్వేల హద్దుల వద్ద ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు.అదే వి ధంగా భర్త పేరిట పాసుపుస్తకం ఉండి ఇటీవల మరణించి ఉంటే వారి బార్య పేరిట పా సుపుస్తకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.పట్టా భూములు,అసైన్ భూములు,ప్రభుత్వ బ ంజరు భూములు లలో రైతులకు ఏమైనా సమస్యలు,తగాదాలు ఉన్న తమ దృష్టికి తీ సుకొని రావాలన్నారు.అటువంటి భూములను క్షుణ్ణంగా పరిశీలించారు.అర్హులైన రైతులకు న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,వి.ఆర్.ఓ అయ్యన్న గ్రామ నాయకులు షేక్ సజ్జద్ అహమ్మద్,రైతులు,సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వాహణ కమిటీ శిక్షణ కార్యక్రమం

**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల నిర్వహణ కమిటీ ఎస్ఎంసి చైర్మన్లకు ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణకు మండల విద్యాశాఖాధికారులు అనురాధ, నయాంతుల్లాలు, జిల్లా రిసోర్స్ పర్సన్ శేషాద్రి, మద్దిలేటి రాజు, ప్రసాద్లు ఎస్ఎంసి చైర్మన్లకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సాధన ప్రమాణాలు, కమిటీ బాధ్యతలు, మెరుగైన వసతుల కల్పన వంటి అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ఈ శిక్షణ పాఠశాలల అభివృద్ధికి బాటలు వేస్తు విద్యార్థుల బోధనలో నాణ్యతను పెంచడానికి నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాధమిక, ప్రాధమికోన్నత, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

## ఎంఈఓచే యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గడివేముల, జనవరి03, ప్రభాతవార్త;**

గడివేముల మండల విద్యాశాఖ అధికారిణణ (ఎంఈఓ) కుమారి మేరీ సునీత చేతులమీదుగా స్థానిక ఎంఈఓ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ, అధ్యాపక దర్శిని, వాల్ స్టికర్స్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, అధ్యక్షులు వి.వి.సుబ్బయ్య, జిల్లా కౌన్సిలర్స్ అబ్దుల్రవూఫ్, ఉమామహేశ్వరరెడ్డి, లక్ష్మణ్కుమార్, జబీవుల్లా, యూటీఎఫ్ నాయకులు అశోక్కుమార్, పవన్కుమార్, శేఖర్, బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు వి.శ్రీదేవి, మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపు కేంద్రం ప్రారంభం

**గడివేముల, జనవరి03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో జీవిత బీమా పాలసీదారుల ప్రీమియం చెల్లింపు కేంద్రాన్ని ఆత్మకూరు ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడివేముల ప్రాంత ప్రజలు ఎల్ఐసీ రెన్యూవల్ ప్రీమియం చెల్లించాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రీమియం పాయింట్లోనే చెల్లించవచ్చన్నారు. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ క్లబ్ మెంబర్ అక్బర్బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మిషన్లో పడి మహిళ దుర్మరణం

**తుగ్గలి,జనవరి 3,ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామలింగయ్యపల్లె గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. కందిపంటను కోసే మిషన్లో పడి ప్రమాదవశాత్తు ఓ మహిళ దుర్మరణం చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రామలింగయ్యపల్లె గ్రామానికి చెందిన మాధవయ్య తను కౌలుకు చేసిన పొలంలో కందిపంటను మిషన్లో మాధవయ్య భార్య అనంతమ్మలు వేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె కట్టుకున్న చీర మిషన్కు చుట్టుకోవడంతో మిషన్లో పడి ప్రమాదవశాత్తు చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. కళ్లెదుటనే ఆమె మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

## తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరానికే అమలు పరచాలి

**- మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్**

**ఆదోనిలీగల్, జనవరి03, ప్రభాతవార్త;** తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరానికే కూటమి ప్రభుత్వం అమలు పరచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్సార్ ఎస్యూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫయాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదురు చూశారన్నారు. కానీ మొదటికే మోసం అయ్యిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేవలం అధికారంలోకి రావడం కోసమే ఆనాడు ఇంటింటికి తిరిగి అక్క, అయ్యా, అమ్మ అంటూ ఆకు ఓట్లేసి గెలిపించాలని అడుక్కున్నారన్నారు. నేడు అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇంతవరకు ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. ప్రతి కుటుంబంలోని చదువుతున్న విద్యార్థులందరికీ రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం పేరుతో అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలి

**నంద్యాల, 03 జనవరి, ప్రభాతవార్త:** ప్రత్తి ప్రాసెసింగ్ అనంతరం వచ్చే వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులను జిల్లా వ్యవసాయ అధికారి వైపీ.మురళీకృష్ణ ఆదేశించారు. నంద్యాల పట్టణ శివారులోని నాగవెంకటేశ్వర సీడ్స్, వినాయక ఆగ్రో ఇండ్రస్టీస్ను వ్యవసాయ అధికారులు శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శుద్ధి కేంద్రాలల్లోని స్టాక్ రికార్డులు, రిజిస్ట్రర్లు, పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా డీఏఓ మురళీకృష్ణ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు. అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలను మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, విత్తన నిల్వను స్టాక్ బోర్డులలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిల్వల నివేదికలను కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని సూచించారు. తనిఖీల్లో డీఏఓతోపాటు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**పత్తికొండ,జనవరి 3,ప్రభాతవార్త**

సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు మండలంలోని జేయం తాండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిభాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్యాంకుమార్కు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే చేసిన సేవలు చాలా గొప్పవని ఎమ్మెల్యే అన్నారు. సావిత్రిభాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కళ్యాణి చేస్తున్న కృషి ప్రసంశనీయమన్నారు. పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల నుండి 40మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా కృషి చేసిన ఉపాధ్యాయురాలు కళ్యాణిని ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన అందిస్తే పిల్లలు ప్రైవేటు పాఠశాలల వైపు చూడరని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతారన్నారు. అనంతరం జియం పాఠశాల విద్యార్థులకు నోట్పుస్తకాలు,పెన్నులను ఎమ్మెల్యే కళ్యాణి అందచేశారు.

## గ్రామంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**- తహశీల్దార్ సతీష్ కుమార్**

**హొళగుంద,జనవరి 3,ప్రభాతవార్త :** గ్రామంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 8అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీల రూపంలో వచ్చిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార యక్రమంలో విఆర్ఓ ఈరన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు కిరాణా దుకాణాల్లో చోరీ....

**ఆదోనిలీగల్, జనవరి03, ప్రభాతవార్త;** పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైతు బజార్ లోపల మూడు కిరాణా దుకాణాల్లో శుక్రవారం తెల్లవారుజామున దొంగతనం జరిగినట్లు బాధితులు వీరేష్, మంజునాథ్, సికిందర్లు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తమ కిరాణ దుకాణంలో పైకప్పులను దొంగలు చాకచక్యంగా రంధ్రం ఏర్పడేలా కోసి లోపలికి దూరి దుకాణంలోని నగదుతో పాటు కొన్ని కిరాణణ సరుకులను కూడా దొంగలించినట్లు బాధితులు తెలిపారు. వీరేష్ దుకాణంలో రూ.1500తో పాటు కిరాణా సరుకులు కూడా మాయమైనట్లు తెలిపాడు. అదేవిధంగా పక్కనున్న మంజునాథ దుకాణంలో కూడా రూ.2 వేలతో పాటు కిరాణం సరుకులు కూడా చోరీకి గురైనట్లు తెలిపారు. సికిందర్కు చెందిన దుకాణంలో కూడా రేకుల పైకప్పులను తొలగించి రూ.3 వేలు నగదుతో పాటు కిరాణా సరుకులు మాయమైనట్లు తెలిపాడు. దొంగలు గతంలో కూడా తమ దుకాణాల పైకప్పు రేకులకు రంధ్రం వేసి దొంగతనాలకు పాల్పడ్డారని చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీ రాజారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**- రెండవ రోజైన తగ్గని అభిమానం**

**బనగానపల్లెరూరల్, జనవరి3, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి రెండవ రోజు అయినప్పటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు, వస్త్ర వ్యాపారులు, బీసీ కుటుంబ అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రభుత్వ అధికారులు, అనధికారులు, ప్రజలు శుక్రవారం తరలివచ్చారు. ఇందులో భాగంగానే బీసీ రాజారెడ్డికి శాలువలు కప్పి పుష్పగుచ్ఛాలు, పుస్తకాలు, పెన్నులు తదితర వాటిని అందజేసి వివిధ రూపాలు వారి అభిమానాన్ని చాటుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు, రైతులతోపాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన దేవుడిని ప్రార్థించారు.

## తేదేపా కార్యకర్త మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, జనవరి3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన తేదేపా కార్యకర్త మాదబోయిన వెంకటరమణ(73) మృతికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రాయ్బాక్సింగ్ చైర్పర్సన్ బీసీ ఇందిరారెడ్డి సంతాపం తెలిపారు. మృతుడు వెంకటరమణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీసీ ఇందిరారెడ్డి సాధుకొట్టం గ్రామానికి చేరుకుని వెంకటరమణ



భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



**కర్నూలు హాస్పిటల్, జనవరి 3, ప్రభాతవార్త:**

గాయత్రి ఎస్టేట్ లో శ్రీ గురు దత్త పాలి క్లినిక్ నందు జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ,మీసాల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువుకు ఊపిరిపోయిన మహనీయురాలు సావిత్రిభాయిపూలే..!

:- డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు
మైనా,గిరిమూర్తి,ఐద్వా మండల అధ్యక్షురాలు శేఖన్‌బీ



**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త:** ఆడపిల్లల చదువుకు ఊపిరిపోయిన మహనీయురాలు సావిత్రిభాయిపూలే అని డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు మైనా,గిరిమూర్తి,ఐద్వా మండల అధ్యక్షురాలు శేఖన్‌బీలు అన్నారు. శుక్రవారం ఆలూరులోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు మంజుల,రవికుమార్‌లు సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఉమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆడపిల్లలకు వేగుచుక్క,భారత తొలి ఉపాధ్యాయుని సావిత్రిభాయి పూలే అని అన్నారు. మహారాష్ట్రఓ సతారా జిల్లాకు చెందిన నయాగావ్‌లో 1931 జనవరి 3న సావిత్రిభాయి పూలే జన్మించారన్నారు. ఈమెది బాల్యవివాహం ఆనాటి సమాజంలో స్త్రీల సమగ్ర అభివృద్ధి,అన్ని వర్గా మహిళల విముక్తి కోసం ఉద్యమాలు ఒకవైపు జరుగుతున్నాయని,సామాజిక,ఆర్థిక దాడి,స్త్రీ అస్తిత్వాన్ని నాశనం చేసే కుట్ర మరో వైపు ప్రజల స్థితిగతులు,సాంఘీక దురాచారాలు,బాల్య వివాహాలు,సతీ సహగమనం వంటివి సావిత్రీబాయిని కదిలించాయన్నారు. సాంఘీక దురాచారాల నుండి మహిళలను విముక్తి చెందించేందుకు సంస్కరణకు నాంది పలికారన్నారు. పీడిత ప్రజలను సంఘటిత పరచి,బానిస పీడన నుండి విముక్తి కోసం చేసే కృషితో పాటు స్త్రీలకు విద్య,మానవ హక్కులు ఉండాలని గళమిప్పిన సావిత్రీభాయి,జ్యోతిరావు పూలే దంపతులు అన్నారు. వితంతువులను శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేశారని,అనాథస్త్రీలకు,పిల్లలకు శరణాలయాలు,ఆశ్రమాలు ఏర్పాటు చేయించారన్నారు. సత్యశోధక సమాజపు మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వివాహాలను జరిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు మహేష్,బసవరాజు,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు బోటయ్య,నీలకంఠ నాయక్,షాషావలి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**కోడుమూరు,జనవరి 3, ప్రభాతవార్త :** స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సావిత్రి బాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త,ఉపాధ్యాయుని,గొప్ప రచయిత్రి,నిమ్నవర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని ఎన్నటికీ మరువలేమని గుర్తుచేశారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అంటూ కొనియాడారు. భారతదేశం మొదటి మహిళా అద్యాపకురాలుగా పనిచేసిన సావిత్రి బాయి పూలే ఎందరికో మహిళా లోకానికి అక్షర జ్ఞానం,సామాజిక విప్లవ కారిణి,ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన సావిత్రి బాయి చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. అంతేగాక తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రి బాయి పూలే 1848 జనవరి 3న మొదటి సారిగా బాలికల పాటశాలను స్థాపించిన ఘనత ఎన్నటికీ మరువలేమన్నారు. అంతటి త్యాగమూర్తి కీర్తిని ప్రసుట్టం చేసుకునేందుకు ప్రతి ఏటా జనవరి 3వ తేదిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి,సురేష్ కుమార్,బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,మేస్త్రీ వెంకటేష్,వాటర్ వర్కర్సు అంజాద్,శేఖర్,శ్రీను,పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదోని,జనవరి 3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు(ఎమ్మెల్సీ)బిటి నాయుడు చేతుల మీదుగా ఎస్‌టియు 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా నేర్పాలన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ముందుకు తీసుకెళుతామని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు నాగేంద్రప్ప,రమేష్‌నాయుడు,వీరచంద్ర యాదవ్,లోక్య నాయక్,ప్రహ్లాద, శ్రీనివాసులు,నరసింహులు, నాగప్రసాద్,రవి,భీమరాజు,సుధాకర్, ఉరుకుందప్ప, అల్తాఫ్,శ్రీరాములు, నారాయణ,జ్యోతిమూర్తి,ఎస్‌టియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి: స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు పట్టణ అధ్యక్షుడు కె రవి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు నాగరాజు,రమేష్‌నాయుడు,కళ్యాణి,మల్లికార్జున,వీరచంద్రయాదవ్,లోక్యనాయక్, సుధాకర్,ప్రహ్లాద, బీమరాజు, గురుస్వామి,నాయక్,జయరాం, గఫర్, రాముడు,జుబేర్, నిరంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త:** నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకుల కొరకు శుక్రవారం ఆలూరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్‌మేళా నందు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్,బిఎంఎస్ సెక్యూరిటీస్ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 61మంది నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొన్నారు. వీరిలో 29మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు ప్రిన్సిపల్ రమాదేవి,జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆనంద్‌రాజ్‌కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్,నాన్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాసులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి



**ఆస్పరి,జనవరి 3,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్‌లో శుక్రవారం సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ కులమత బేధాలకుఅతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి, ఆధునికవిద్యద్వారానే స్త్రీ విముక్తి చెందుతుందన్నారు. 1848జనవరి1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. మహిళలకు కూడా విద్య చాలా అవసరమని మహిళల విద్యకోసం ఎన్నో అవమానాలు భరించి ఎన్నో ఆటంకాలు ఎదిరించి మహిళలకు విద్య అందించిన ఘనత సావిత్రిభాయి పూలేకి ఉందన్నారు. సావిత్రిభాయి పూలే అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్,అకాడమిక్ డీన్ నిజం,ఉపాధ్యాయులు లావణ్య,చంద్రకళ, గాయత్రి,అంజినమ్మ, సౌమ్య,రమాదేవి,పద్మావతి, తులసి,భవాని,నవీన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**పగిద్యాల, జనవరి 3,ప్రభాతవార్త :** భారత తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అనీ మండల విద్యాశాఖాధికారి-2, యర్రం మురళీమోహన్‌రెడ్డి అన్నారు. పగిద్యాల మండలం తూర్పు నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా పాఠశాల ప్రధాపాధ్యాయురాలు జెరీనాబేగం అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అనీ, అంతేకాకుండా మహిళలకు మొదట పాఠశాలను స్థాపించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అనీ ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి జయంతి వేడుకలు



**చిలకలడోణ (మంత్రాలయం),జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో సావిత్రిభాయి పూల193వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రిని స్పల్ శాంతి,బిఎస్‌స్ రాష్ట్ర కార్యదర్శి బోయ విజయుడు,ప్రెసిడెంట్ రామతీర్థంఅమరేష్ ఆధ్వర్ర ్యం లో నిర్వహిం చారు.ముందుగా సావిత్రిభా యిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త అండదండలతో అంటరాని స్త్రీలకు విద్యనేర్పిన ఘనత సావిత్రిభాయికి దక్కుతుందన్నారు.ఆరోజుల్లోనే మహిళల కొరకు 50 పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు.సతీసహగమనం,బాల్యవివాహాలను నిరోధించడం,వితంతు పునర్వివాహ చట్టాలపై పోరాటాలు చేశారన్నారు.సావిత్రిభాయి అడుగుజాడల్లో పయనించి ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి ప్రసన్న,టీచర్లు భ్రమరాంబ,లక్ష్మీదేవి, రామకృష్ణవేణి,అనసూయ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నందికొట్కూరు,జనవరి 3,ప్రభాతవార్త:** స్థానిక కార్యాలయంలో ఏఐటియుసీ,ఏఐఎస్ఎఫ్ నాయకులు సావిత్రిబాయి 194వ జయంతి సంధర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులువి.రఘురాంమూర్తి, సపిఐ కార్యదర్శి శ్రీనువాసులు మాట్లాడుతు అనాడు విద్య లేక వివేకం లేక పురోగతి లేదు అనే మాటలతో సావిత్రిబాయి పూలే భారతదేశ విద్యా వ్యవస్థను ఒక మలుపు తిప్పిన ఆమె సేవలు అంకితభావంతో ఆచరణమైందని అంతే కాక బాలికల కోసం తొలి పాఠశాల 1848లో ప్రారంభించి విద్యవ్యాప్తికిఇ కృషి చేసిన మహానీయురాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహానంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు

**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త;** మానవతావాది,మాతృమూర్తి సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలోని తుంబళబీడు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హెచ్‌ఎం,ఉపాధ్యాయులు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అన్నారు. సావిత్రిభాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని ఆమె అహర్నిషలు విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మానవతావాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు,రమణారెడ్డి,సూర్యనారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య విప్లవకర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

**దేవనకొండ,జనవరి 3,ప్రభాతవార్త:** స్త్రీ విద్య విప్లవకర్త చదువుల తల్లిఇ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని ఆమె సేవలను వక్తలు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె రోశన్న ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంత్రి సంధర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీ సాధికారితకు బాట వేసిందని, స్త్రీలు విద్యలో సామాజిక సాంకేతిక రంగాల్లో అద్వితీయ పాత్ర వహించడానికి పునాది వేసిందని, ఆమె ఒక సాహసవంతురాలని, స్త్రీలకు విద్య కలిగితేనే వారు ప్రపంచ మానవులుగా ఎదుగుతారని గుర్తించిన సామాజిక శాస్త్రవేత్త సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెబ్సిబా, హేమలత, ప్రమీల, అనిల్,వెంకటేసప్ప, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు పునాది వేసింది సావిత్రిబాయి పూలే



**యూనివర్శిటీ అధికారులు కర్నూలు విద్య, జనవరి 3, ప్రభాతవార్త:** ఆనాటి వివక్షను ఎదుర్కొని భర్త సహకారంతో స్త్రీ విద్యకు సావిత్రిబాయి పూలే పునాది వేసిందని క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని క్లస్టర్ యూనివర్శిటి విశ్వవిద్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశంలో మహిళలు వివక్షను ఎదుర్కొంటున్న రోజుల్లో ధైర్యంగా చదువుకొని మహిళలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సావిత్రిబాయి పూలే ఇచ్చిన సూ ర్తితో మహిళలు ఇంతితై వటుడింతై అన్నవిధంగా అభివృద్ధి చెందారని గుర్తుచేశారు. కేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతి గృహానికి సావిత్రిబాయి పూలే పేరుపెడతామని హామి ఇచ్చారు. రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మానవతావాది సావిత్రిబాయి పూలే అన్నారు ఈకార్యక్రమంలో క్లస్టర్ విశ్వవిద్యాలయం డిగ్రీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## రుద్రవరం పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. శుక్రవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర ్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆడపిల్ల చదువుకోసం నిరంతరం పోరాడిన సామాజిక ఉద్యమకారిణి శ్రీసావిత్రిబాయి పూలే బాలికల చదువుకోసం ఎన్ని అడ్డంకులు కలిగించినా అధిగమించి బాలికల కోసం 52 పాఠశాలలు స్థాపించిన విధానాన్ని గుర్తుచేసుకోవచ్చున్నారు. అలాగే సాంఘీక దురాచారాల, మూఢనమ్మకాల నిర్మూలన కోసం భర్త జ్యోతిరావు పూలేతో కలిసి కృషిచేసిన విధానాన్ని ఆయన వివరించారు. ఈసందర్భంగా ఆపస్ యూనియన్ వసుంధర ఇంగ్లీషు మీడియం చెబుతూ అందరి మన్ననలు పొందారని మండలస్థాయిలో బెస్ట్ టీచర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారని అందుకు గౌరవంగా మండల విద్యాధికారి లక్ష్మీ, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు చేతుల మీదుగా ఆమెకు ఘనంగా చిరుసత్కారం చేశారు. ఈసందర్భంగా ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే



**ఆళ్లగడ్డ, జనవరి 3, ప్రభాతవార్త:** భారతీయ సంఘ సంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ అని ఆళ్లగడ్డ మండల విద్యాధికారి శోభా వివేకావతి, అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషాలు తెలిపారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు



**రచ్చుమర్రి(మంత్రాలయం),జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని బంగారమ్మదేవి ఆలయం దగ్గర ఉన్న ఎంపియుపిపాఠశాల ఉపాధ్యాయులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు విద్యాబుద్దులే కాదు వారికి ఆపద సమయంలో కూడా ఆదుకుంటామని నిరూపించారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన మజ్జిగ నాగేంద్ర అనేవ్యక్తి గతకొద్ది రోజులక్రితం మాలపల్లి గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు.అయితే మృతిచెందిన నాగేంద్ర కుమారులు,కుమార్తెలు అయిన మజ్జిగ రాజు,నందిని,రాజేశ్వరి,శివకుమార్‌లు చదువుకుంటున్నారు. విద్యార్థుల తండ్రి మృతిచెందడంతో విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో శుక్రవారం వారి కుటుంబానికి రూ.11,000 ఆర్థిక సహాయం చేశారు.తద్వారా తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయులు చేసిన ఈ మంచిపనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మెన్ జెట్టిపద్మం భం,హెచ్‌ఎం రత్నకుమారి,ఉపాధ్యాయులు వెంకటస్వామి, రాంప్రసాద్, శ్రీనివా సులు,ఇబ్రహీం, హనుమంతు,శ్రీదేవి,శ్యామలత,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## హిందుదేవాలయాల పరిరక్షణకు నడుబిగించండి

**కోవెలకుంట్ల, జనవరి 3,ప్రభాతవార్త:** దేశములో రాష్ట్రంలో హిందు దేవాలయాలకు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని విశ్వహిందుపరిషత్ అద్వర్యలో పట్టణంలో ర్యాలీ చేపట్టారు గురువారము రాత్రి 6గంట ప్రాంతంలో కోవెలకుంట్ల పట్టణంలోమ గాందీ సెంటరు నుండి సంతపేట మీదుగా నాల్గు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈసందర్బముగా దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుబిగించాలఅంటు నినాదాలు చేస్తున్న ర్యాలీ చేపట్టారు

## ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు..!

:- ఆర్డీఓ భరత్ నాయక్

**పత్తికొండ,జనవరి 3,ప్రభాతవార్త:** ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని ఆర్డీఓ భరత్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భరత్ నాయక్ చేతుల మీదుగా ఎస్‌టియు 2025 నూతన దినచర్య పుస్తకాన్ని,క్యాలెండర్,గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ పౌరుల్ని తీర్చిదిద్దినప్పుడే ఉత్తమ సమాజం ఏర్పడుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అలాంటి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దవలసినటువంటి బాధ్యత ఉపాధ్యాయ వర్గంపై ఉందన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా మరవకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ,నారాయణ,వీరస్వామి,జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇట్రెడ్డి రామ్మోహన్‌రెడ్డి,మండల అధ్యక్ష,కార్యదర్శులు చంద్రశేఖర్,బలరాముడు,మారుతి,తుగ్గలి మండల నాయకులు సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుతోనే భూ సమస్యలు పరిష్కారం

**ఆస్పరి,జనవరి 3,ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సులతోనే రైతుల భూసమస్యలు పరిష్కారం జరుగుతాయని తహశీల్దార్ శివశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బనవనూరు గ్రామ సచివాలయంలో ఇంచార్జ్ విఆర్ఓ బలరాం ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు రైతులు అర్జీలతో వస్తున్నారని ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. సదస్సులో 6అర్జీలు వచ్చాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు,ఆర్ఐ రంగస్వామి,మండల సర్వేయరు శ్రీనివాసులు,విఆర్ఓ రామాంజనేయులు,సర్పంచ్ పెద్దిరెడ్డి,ఎంపిటిసి ప్రభావతమ్మ,పంచాయతీ కార్యదర్శి సహారాబాను,టిడిపి నాయకులు హనుమంతురెడ్డి,సర్వేయరు విజయలక్ష్మి,సిబ్బంది రమేష్,రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

**గడివేముల, జనవరి03, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కరిమద్దెల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న రైతులు, ప్రజల నుంచి 12 అర్జీలను స్వీకరించినట్లు తహసీల్దార్ తెలిపారు. వాటిపై విచారణ చేపట్టి త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం నేటి సమాజానికి ఆదర్శం

**వెలుగోడు, జనవరి 3, ప్రభాతవార్త:** మహిళల అభివృద్దికోసం సాంఘీక దురాచారాలను ఎదిరించి తమ జీవితాన్ని సమర్పణ చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి సమాజానికి ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహకోశాధికారి కృష్ణారెడ్డి అన్నారు. సావి త్రిబాయి పూలే జయంతి వేడుకలకు ఎంఈఓ బ్రహ్మనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడే సమాజంలో చైతన్యం వస్తుందని దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం మండలంలో ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయిణిలను శాలువ కప్పి మెమోంటోతో సన్మానించారు. కార క్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే, షఫి, ఏపీ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నళిని ఏపీ ఉపాధ్యాయ సంఘం జిల్లా మీడియా కార్యదర్శి నాయకులు సురేష్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నరసింహులు, నాగసుబ్బు, దస్తగిరి, బ్రహ్మయ్య, మహిళా ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## రైతులకు ఈకేవైసీ తప్పనిసరి

**వెలుగోడు, జనవరి 3, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని రైతులు ప్రాథమిక వ్యవసాయ కో-అపరేటివ్ సొసైటి నందు బ్యాంకు ఖాతా కలిగిన రైతులు తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోత్కూరు గ్రామంలో రచ్చబండ వద్ద సొసైటి యందు ఖాతాలు కలిగిన రైతులతో చర్చించి ఈకేవైసిపై అవగాహన కలి ంచారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 4812 మంది రైతులు ఖాతా సవరణకు సంబంధించి అయా గ్రామాల సచివాలయాల నందు ఈకేవైసి పెండింగ్ రాగ సచివాలయ సిబ్బంది ఖాతాదారులతో సంప్రదించి 2575 మంది ఖాతాదారుల ఈకెవైసీ 54 శాతం పూర్తిచేశారు. ఇంకా 2237 మంది రైతులు ఈకెవైసి చేయించుకోలేదన్నారు. రైతులు ఈకెవైసీ పూర్తిచేయకపోతే అట్టిరైతులకు వ్యవసాయ పంటరుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు మరేఇతర బ్యాంకు సంబంధించిన పథకాల అర్హత కోల్పోతారన్నారు. రైతులు అధార్ అనుసంధానమైన మొబైల్ ఓటిపి ద్వారా గానీ ఐరిష్‌తో గానీ వేలిముద్రతో సంబంధిత సచివాలయాలకు వెళ్లి ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈకార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగలింగం, రైతులు పాల్గొన్నారు.

## మాల మహానాడు రాయలసీమ యుద్ద గర్జన



**నంద్యాల, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** మాలమహానాడు రాయలసీమ యుద్ద గర్జన ఈనెల 23న కర్నూలు ఎస్టీబిసి కళాశాల అవరణలో జరుగుతున్న గర్జన సమావేశానికి నంద్యాల జిల్లాలోని మాల జాతియులందరు సంఘటిత శక్తితో ఐక్యతను చాటిచెప్పడానికి రాష్ట్ర నాయకులు ఈటే ఓబులేసు, మేధావి వెంకటేశ్వర్లు, మాల మహానాడు వ్యవసా ్ధపక అధ్యక్షులు ఒకరైన మాధవస్వామి, మాలమహానాడు రాష్ట్ర నాయకులు కడియం సాంబశివుడు, బెల్లం రాజ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం లక్ష్మీ, రాష్ట్ర మహిళా కార్యదర్శి రోజమ్మ దళిత మహిళా రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాదులు దండు పుల్లన్న, గొడుగు రవికుమార్, డిఎన్ చింతలయ్య, చిన్నలింగమయ్య, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, వైసీ పుల్లయ్య, ఎం రాజశేఖర్, మేకల వెంకట్, రామసుబ్బయ్య, ఇండ్ల వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్న సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశానికి మాలమహానాడు గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి అధ్యక్షత వహించారు. ఈసందర ్బంగా మేకల లింగస్వామి మాట్లాడుతూ వర్గీకరణ అనేది రాజ్యాగబద్ధంగా జరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని దీనికి విరుద్దంగా ప్రభుత్వాలు వర్గీకరణ చేయడానికి సమాయత్తం కావడం మాలలు జీర్ణించుకోలేని అంశమని వర్గీకరణ రాజ్యాంగబద్దంగా చేయాల్సినటువంటి ప్రభుత్వాలే వర్గీకరణ అంశాన్ని తప్పుదోవతో మభ్యపెడుతున్నాయని కనమరుగుచేస్తున్నాయని రాజ్యాంగబద్దంగా చేయాల్సిన వర్గీకరణను తప్పుదోవ పట్టిస్తున్నారని రాజ్యాంగానికి విలువలేకుండా చేస్తున్నటువంటి నైజాన్ని మేధావులందరు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మహోన్నత ఆశయంతో ఆనాడు రిజర్వేషన్ల ఫలాలు అంటరానితనం, అస్పృశ్యత అధారంగా రూపుమాపి రాజ్యాధికారానికి విరుద్దంగా తమదైన శైలిలో వర్గీకరణ ఫలాలను సరైన రీతిలో విభజించుట లేదని ఇది ప్రతిమేధావికి తెలిసిన రాజ్యాంగ సత్యమన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వర్గానికి కొమ్ముకాస్తు ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారని ఇది సరైన సిద్దాంతం మార్గం కాదని ఇది కేవలం రెండు కులాల మధ్య ఈర్షద్వేషాలు రేకెత్తించడానికి ఒక మార్గంగా ఎంచుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మూర్ఖత్వాన్ని వీడి సరైన సమానత్వ దృష్టితో రాజ్యాంగ ఫలాలు అందరికి అందవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని తమదైన భావోద్వేగంతో తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను సమగ్రంగా సంయుక్తంగా వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలి

సమ్మెకాలపు ఒప్పందాల అమలుకు జీఓ జారీ చేయాలి




**ఆత్మకూరు,జనవరి03,ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాల అమలుకు జిఓ జారీ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఎపి మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగన్న, పెద్దనాగరాజు, తిమయ్య, గొడుగు రాజు, సువర్ణమ్మలు అన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కానుక ప్రతి కార్మికునికి రూ.1000 ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా, దహన సంస్కరణల ఆర్థిక సహాయం పెంపు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరని పర్మినెంట్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు, హెల్త్, రిస్క్ అలవెన్సు ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జయన్న, బాలరాజు, నాగన్న, సురేష్, దరగయ్య, చిన్న లింగస్వామి, సుగుణమ్మ, మరియమ్మ, జీవరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదు..

:-మారెమ్మ దేవరపై కోసిగిలో పర్యటించిన డీఎస్పీ ఉపేంద్రబాబు..

కోసిగి, జనవరి 3, ప్రభాతవార్తమండల కేంద్రమైన కోసిగిలో ఈ నెల 7, 8వ తేదీలలో జరుగబోవు మారెమ్మ దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్పీ ఉపేంద్రబాబు సూచించారు..శుక్రవారం ఆయన కోసిగిలో మారెమ్మ దేవరజరుగుతున్న దేవాలయలను పరిశీలించారు..కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్‌లతో కలసి డీఎస్పీ ఉపేంద్రబాబు కోసిగిలో పలుప్రాంతాలలో పర్యటించి దేవరపై సమీక్షించారు.. ఈ సందర్భంగా డీఎస్పీ దేవాలయ పెద్దలతో కలసి దేవరను ప్రశాంతంగా జరుపుకోవాలనిఎలాంటి ఘర్షణలకు, అవాంఛనీయలకు తావివ ్వకుండా సహకరించాలని కోరారు..దేవర ముసుగులో అసాంఘీక కలాపాలు కొనసాగించరాదని,ముఖ్యంగా కర్ణాటక మద్యం కలిగి ఉన్న వారిపై, మద్యం సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. అంతేకాక దేవర జరుగుసమయంలో విద్యుత్ అలంకరణ, దేవర సంబరాలను తగుజాగ్రత్తలు తీసుకునేలు చర్యలు తీసుకుని శాంతియుత వాతావరణంలో దేవర ఉత్సవంజరిగే విధంగా ప్రజలు భాగస్వామ్యులు కావలని సూచించారు..పురాతన ఇళ్లు ఉండే వారు ఇళ్లపై నిలబడి వేడుకలను చూడరాదని, శాంతి,భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.. అనంతరం గ్రామంలోని దేవర జరుపుతున్న పలు మారెమ్మ దేవాలయాలను సందర్శించి దేవాలయ పెద్దలతో చర్చించారు.. ఈయన వెంట మంత్రాలయం సిఐ రామాంజులు, కోసిగి పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు..

# ఇవేమి తూకాలు సారూ..!

: చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న డీలర్లు
: పది కేజిలలకు రెండు కేజిలు తక్కువ
: తనిఖీలు చేయని రెవెన్యూ అధికారులు
: నల్లబజారుకు తరలివెళ్ళుతున్న సబ్సిడి బియ్యం
: జోరుగా సాగుతున్న బియ్యం దందా
: మిల్లులకు చేరి సన్నబియ్యంగా ప్రజల చెంతకు

**ప్యాపిలి జనవరి3(ప్రభాతవార్త):** అత్యాశ, అధిక సంపాదన ధ్యాసలతో మనిషి పరుగులు పెడుతున్నారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సంపాదన కోసమే వినియోగిస్తున్నారు. ఎవ్వరు ఏ విధంగా పోయిన పర్వాలేదు..తాము మాత్రమే బాగుండాలనే దురాశ పెరిగిపోయింది. పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తూ కోట్లాది రూపాయలను దండుకుంటున్న ఘరానా కేటుగాళ్ళు అధికంగా ఉన్నారు. ఉన్నతస్థాయి నుండి కిందిస్థాయి వరకు నాయకులు, అధికారులు రేషన్ దందాలో భాగస్వాములుగా మారుతున్నారు. దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ప్రజలకు కార్డులను అందించి వాటి ద్వార ప్రజలకు పంపిణి చేస్తున్న సబ్సిడి బియ్యంలో డీలర్లు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. తూకాలు వేయడంలో ఘరానా మోసాలకు పాల్పడుతున్నారు. పది కేజిల బియ్యంకు రెండు కేజిలు తక్కువగా వేస్తున్నారు. పేరుకు ఎలక్ట్రానిక్ కాటాలు అయినప్పటికి తూకాలలో మాత్రం చేతివాటాలను చూపుతున్నారు. ప్యాపిలి మండలంలోని రేషన్‌షాపులలో తూకాలలో జరుగుతున్న మోసాలపై ప్రభాతవార్త కథనం. మండల పరిధిలో 53రేషన్ షాపులు ఉన్నాయి. పదివేలకు పైగా కారుడారులు ఉన్నారు. ప్రతినెల దాదాపు వంద టను ్నలకు పైగా రేషన్ బియ్యం రేషన్‌డీలరు షాపులకు పంపిణి చేస్తున్నారు. కార్డుదారులకు బియ్యం తూకం వేయడంలో డీలర్లు సిద్ధహస్తులుగా మారారు. పది కేజిల బియ్యం



తూకం వేసే కార్డుదా రునికి మాత్రం నికరంగా ఎనిమిది కేజిల బియ్యం మాత్రమే అందుతున్నాయి. ఎలక్ట్రానిక్ కాటాలో మాత్రం పదికేజిలు నమోదు అయ్యే విధంగా మార్పులు చేసి మరి ప్రజలను మోసం చేస్తున్నారు. కార్డుదారులకు తూకాలు తక్కువ ఇచ్చి మిగిలిని బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్నారు. డీలర్ల నుండి బియ్యం వ్యాపారులు కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నారు. మిల్లులకు చేరిన రేషన్‌బియ్యాన్ని సైక్లింగ్ చేసి సన్నబియ్యంగా తిరిగి ప్రజలకు కేజి 60 నుండి 70 రూపాయల వరకు విక్రయిస్తూ జేబులను నింపుకుంటున్నారు. రేషన్ బియ్యం మాఫియా వెనక పెద్ద తలకాయలు ఉండటంతో రెవెన్యూ అధికారులు కూడ పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు రేషన్‌షాపులలో తనిఖీలు చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం తమకేమి సంబంధం లేదనే విధంగా వ్యవహరిస్తున్నారు. కాటాలను పరిశీలించాల్సిన తూనికల కొలతల శాఖ అధికారులు కూడ నిర్లక్ష్యంగానే పని చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కాటాలకు సీలు వేయడం తప్ప తనిఖీ చేయడాన్ని వారు కూడ మరిచిపోయారని చెప్పవచ్చు. డీలర్లు ఇష్టారాజ్యంగా తూకాలలో వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిని వింతగా చూడటమే పనిగా పెట్టుకున్నారు. ఒకవేళ ఎవ్వరైన పిర్యాదుచేస్తే అధికారులకు మాత్రం కాసులు కురుస్తాయనే పుకార్లు వినిపిస్తున్నాయి. పిర్యాదుల వచ్చిన సందర్భాలలో మరిన్ని ముడుపులు అధికారులకు ముట్టచెప్పడం చేతులు దులుపుకుని రావడం డీలర్లకు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని ప్రజలు చమత్కరిస్తున్నారు. ప్రజలకు రేషన్‌బియ్యం బదులుగా నగదు పంపిణి చేస్తే బియ్యం దందాలకు చెక్ పెట్టవచ్చని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వాలు మారినప్పటికి బియ్యం దందాలు మాత్రం యదేచ్ఛగా జరుగుతున్నాయి. అధికారంలో ఎవ్వరు ఉంటే వారి నాయకగణాలు బియ్యం దందాలకు నాయకత్వం వహిస్తూ రెండు చేతులలో అర్జిస్తున్నారు. ఎవ్వరిని ప్రశ్నించకుండ ముందస్తు ఏర్పాట్లు చేసుకుని దర్జాగా రేషన్‌బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. గోడౌన్‌లోనే బస్తాకు 50 కేజిలు రావడం లేదని తమకు కూడ అధికారులు 48 కేజిలే ఇస్తున్నారని డీలర్లు చెపుతున్నారు. అంటే గోడౌన్ నుండే రేషన్ బియ్యం దందా ప్రారంభమవు తుందని డీలర్లే స్వయంగా చెప్పుతున్నారు. రేషన్‌షాపులలో ఇవేమి తూకాలు సారూ అంటూ కార్డుదారులు అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైన రేషన్ షాపులలో తూకాలలో బియ్యం తక్కువ రాకుండ అధికారులు చర్యలు తీసుకుని అక్రమ బియ్యం దందాలను అరికట్టాలని ప్రజలు కోరారు.

# రామ్‌కో సిమెంట్ పరిశ్రమ కాలుష్యం పై.. ప్రజాభిప్రాయ సేకరణ

**కొలిమిగుండ్ల, జనవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామ సమీపంలో ఉన్న రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వద్ద కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ చరణ్ మరియు పర్యావరణ అధికారులు హాజరయ్యారు. వివరాల్లోకి వెళితే రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఉత్పత్తిస్థాయి పెంచుకోవడానికి పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పర్యావరణ కన్సల్టెంట్ జి.చంద్రమౌళి మాట్లాడుతూ రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని క్లింకర్ 3.15 ఎంపిపిఏ నుండి 6.3 ఎంపిపిఏకు పెంచుటకు మరియు సిమెంట్ 2.0 నుండి 5.0 ఎంపిపిఏకు మరియు వేస్ట్ హీట్ రికవరీ పవర్ ప్లాంట్ 12.15 ఎండబ్ల్యూ నుండి 27.15 ఎండబ్ల్యూ వరకు పెంచుటకు సర్వే నంబర్ 171, 190, 330, 641 మొదలగు సర్వే నంబర్లల్లో ఈ ప్లాంట్ నిర్మించుటకు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఈ ప్లాంట్ వల్ల ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మరియు పలు జాగ్రత్తల గురించి దుమ్ము, ధూళి, బ్లాస్టింగ్ శబ్దాల గురించి రైతులకు, ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ రామ్‌కో సిమెంట్ యాజమాన్యం వారు గ్రామాల్లో చేసిన ఎస్ఆర్ఐ నిధుల గురించి తెలియజేశారు. అలాగే భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని పలువురు వక్తలు యాజమాన్యానికి సూచించారు. ఫ్యాక్టరీకి అతి దగ్గరలో ఉన్న రైతుల భూములను రామ్‌కో యాజమాన్యం కొనుగోలు చేయాలని రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని రైతులు, పలువురు ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా రామ్‌కో యాజమాన్యానికి తెలియజేశారు. మాట్లాడినవారిలో కల్వటాల సర్పంచ్ సుమలత,



మీర్జాపురం సర్పంచ్ బి.మహేశ్వరరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, భూములు కోల్పోయిన రైతులు కామిని ప్రతాప్‌రెడ్డి, కామిని తిమ్మారెడ్డి, పలువురు మహిళలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతులు చేసిన డిమాండ్లను ఒకటి తరువాత ఒకటి గ్రామాల్లో అభివృద్ధి చేస్తామని మరియు మండల కేంద్రంలో ఆసుపత్రి, సీబీఎస్ఈ పాఠశాల, పార్క్, అంబులెన్స్ సౌకర్యాలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఈ కార్యక్రమాలన్ని ప్రజలకు అందుబాటులో తెస్తామని రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజుఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశానికి ఆళ్లగడ్డ డీఎస్పీ మరియు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, మరో ఇద్దరు సీఐలు, పది మంది ఎస్ఐలు, 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రామ్‌కో అడ్మిన్‌హెడ్ రామరాజు, మైన్స్ ఏజీఎం అజ్మల్ అహమ్మద్, సిబ్బంది, రైతులు వి.ఆర్.లక్ష్మిరెడ్డి, భూములు కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే

**కర్నూలు హాస్పిటల్, జనవరి 3, ప్రభాతవార్త:**



మహిళా చైతన్యమూర్తిగా సమాజంలో అనేక కులమతాలను రూపుమాపడానికి విశేష కృషిచేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఏపీ రాష్ట్ర నాయి బ్రహ్మణ వేల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కారొ ్రేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని బి క్యాంపు సమీపంలో గల బీసీ భవన్ నందు జాతీయ బీసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అద్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో పాటు పాలకవీటి విజయకుమార్ పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటితో కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పోరాడిన మహిళా సావిత్రిబాయి పూలే అన్నారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయు రాలుగా, సంఘ సంస్కర్త రచయితగా అట్టడుగువర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వంత్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తిగా కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కమిట్ట శ్రీనివాసులు, టిడిపి జిల్లా ఉపాధ్య క్షుడు కృష్ణజరావు, టిడిపి మహిళా అధ్యక్షురాలు కె పార్వతమ్మ టిడిపి బెస్త సాధికారిక కమిటి జిల్లా అధ్యక్షుడు పిజి వెంకటేష్, జిల్లా, మండల బిసి నాయకులు పాల్గొన్నారు.

# పనిప్రదేశంలోనే గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

**ఆదోని, జనవరి 3, ప్రభాతవార్త**



పనిప్రదేశంలోనే గుండెపోటుతో ఉపాధి కూలీ వై ఆంజనేయ(42) మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. వై ఆంజనేయ అనే ఉపాధి హామీ కూలీ జాబ్ కార్డునెంబర్-603 గుండె పోటుతో పనిప్రదేశంలో మృతిచెందాడు. మృతుడికి నలుగురు సంతానం ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. 9ఏళ్ల క్రితమే భార్య అనారోగ్యంతో మరణించింది. దీంతో పిల్లలు తల్లిదండ్రులు లేని అనాధలుగా మిగిలారు. మృతుడి కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న, మండల కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దోమ పుట్టరాదు..దోమ కుట్టరాదు

**నంద్యాల, 03 జనవరి, ప్రభాతవార్త:**



దోమ పుట్టరాదు... దోమ కుట్టరాదు అన్న నినాదంలో భాగంగా రాయలసీమ జోన్ మలేరియా అధికారి డాక్టర్ కె.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో నంద్యాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ప్రాంతంలో ఇంటింటికి తిరిగి దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు జడ్ఎంఓ సూచించారు. అలాగే ల్యాబ్ టెక్నిషియన్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జడ్ఎంఓ లక్ష్మానాయక్ పాల్గొన్నారు. ఎల్‌టీలు తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, రిజిస్ట్రర్లు, రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే పాజిటివ్ వచ్చిన రోగులకు సంబంధించి ఆధార్‌లో ఉండే చిరునామాను కాకుండా ప్రస్తుతం నివాసం ఉంటున్న చిరునామాను నమోదు చేయడం ద్వారా రోగికి చికిత్స అందించడానికి వీలవుతుందని ఇతరులకు సోకకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు, ఏఎంఓ జి.వరప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఔదార్యం

– దివ్యాంగుడికి ఆర్థిక సహాయం

**ఆలూరు రూరల్, జనవరి3, ప్రభాతవార్త:**



ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ నిరుద్యోగ దివ్యాంగుడికి ఆర్థిక సహాయం చేసి తన ఔదారా ్యన్ని చాటుకున్నారు. వివరాలో ్లకి వెళితే మండలంలోని హత్తి బెళగల్ గ్రామానికి చెందిన గోరంట్ల అనే దివ్యాంగుడు బ్యాంక్ కోచింగ్ తీసుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో శుక్రవారం ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్‌ను సంప్రదించారు. దీంతో ఎస్ఐ దిలీప్ కుమార్ తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలని గోరంట్లకు ఎస్ఐ సూచించారు. అనంతరం గోరంట్ల ఆర్థిక సహాయం చేసిన ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇస్తేమా పనులపై నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా పరిశీలన

: 1000మంది పోలీసు సిబ్బందితో బందోబస్తూ
: 100 ఎకరాలలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు
: ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో పర్యవేక్షన

**ఆత్మకూరు, జనవరి03, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతంలోని కడప, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలను కలుపుకోని మొట్టమొదటి సారిగా ఆత్మకూరు ప్రాంతంలో ఈనెల 7,8,9 తేదిలలో జరిగే ఇస్తేమా ప్రార్థనాలు ప్రారంభం అవుతున్న నేపధ్యంలో ఆ పనులను పరివేక్షన చేసేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఇస్తేమా ప్రాంతాన్ని పరిశీలన చేశారు. ముందుగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ ట్రాఫిక్ నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టే విదంగా మైనార్టీ



సోదరులతో పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రార్ధనాలకు వచ్చే మైనార్టీ సోదరులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా 100 ఎకరాలలో ఏర్పాట్లు చేశారు. మరో 200ల ఎకరాలలో ప్రార్ధనాలు నిర్వహించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. 1000మంది పోలీసు సిబ్బందితో ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో 3రోజుల పాటు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనీఖీ చేసి డివిజనల్ స్థాయిలో సిఐలు, ఎస్ఐలతో ముఖ ్య సమీక్ష సమావేశంను నిర్వహించి నేరచరిత్రలపై పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, రికార్డులను పరిశీలన చేశారు. ఆత్మకూరు పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా జన్మదిన వేడుకలు.. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా జన్మదిన వేడుకల సందర్భంగా ఇస్తేమా పనులను పర్యవేక్షణ ముగిసిన తర్వాత స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించి పోలీసు శాఖ అతిధి గృహంలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా జన్మదిన వేడుకలను ఆత్మకూరు డివిజనల్ అధికారి రామాంజి నాయక్ సిఐలు సుబ్రమణ్యం, ప్రవీన్‌కుమార్, చంద్రబాబు, అర్బన్ సిఐ రాము, ఎస్ఐలు ఓబులేసు, విష్ణునారాయణ, వెంకటనారాయణరెడ్డి, కేశవ, సురేష్‌బాబు, లక్ష్మినారాయణతో పాటు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున్న నిర్వహించుకున్నారు.

# ఉపాది పనులు కల్పించడములో నిర్లక్ష్యం వహిస్తే సహించం



**నంద్యాల ,జనవరి 3, ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలో ఉపాది మామీ పథకము కింద వేతనదారులకు పనులు కల్పించడములో నిర్లక్ష్యం వహిస్తే సంహించేది లేదని ఎపి, యంపిడిఓలను జిల్లా కలెక్టరు రాజకుమారి హెచ్చరించారు. శక్రవారము కలెక్టరేట్‌లోని యన్ఐసి వీడియో కాన్ఫరెన్సు హాలునుండి వాడియో కాన్ఫరెన్సు ద్వారా ఉపాది మామీ పథకము లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశములో ద్వామా పిడి జనార్దనరావు, పశుసంవర్ధ శాఖ అదికారిర గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఉపాది హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్నిపంచడము ఎపిడి, ఏపివోలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగు పరుచుకుని నిర్దెశించిన పనుల్లో లక్ష్యాన్నిఇ సాదించడములో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. లెబర్ బర్జెట కింద వేతన దారులకు వంద రోజులు పనిదినాలు కల్పించడముతో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 23 లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలము 3000 మందికి మాత్రమే వందరోజులు పని దినాలు కల్పించడము నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72 లక్షల హౌసింగ్ మ్యాన్డెస్ ఉన్నప్పటికి పనులు కల్పించలేక పోయారని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేస్తు అగ్రహించారు. అద్వాన రీతిలో ప్రగతి చూపిన అదికారుల ఫైళ్లను సర్క్యులేట్ చేయాలని ద్వామా పిడిని అదేశించారు. పనులు కల్పించడములో అశ్రరద్ద చేస్తున్నారన్నారు. లేబర్ బర్జెట సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానములో ప్రగతి ఉండడముపై సంబందిత అదికారులను కలెక్టరు ప్రశ్నిస్తూ నిర్దెశించిన పనుల్నింటిని మార్చి 31లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలన్నారు.

# మశీదుపురంలో రెచ్చి పోయిన తెలుగు తమ్ముళ్లు దళితులపై దాడి

: మహిళలతో సహా 5మంది గాయాలు
: ఆసుపత్రిలో చిక్సి పొందుతున్న బాదితులు

**నంద్యాల, జనవరి 3, ప్రభాతవార్తప్రతినిది**



మహానంది మండలంలోని మశీదుపురములో తెలుగు తమ్ముళ్ల దళిత వైసిపి కార్యకర్తలపై దాడి చేసి గాయ పరచిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా మహానంది మండలంలోని మశీదుపురము నూతన సంవత్సరము పురస్కరించుకుని ఎస్సి కాలనీలో వైసిపి ప్లెక్సిలు, బ్యానర్లు కట్టి అంగంగా వైభవముగా నూతన సంవత్స వేడుకలు నిర్వహించారు. దీనితో రెచ్చి పోయిన తెలుగు తమ్ములు గురువారము రాత్రి ప్రొద్దు పోయిన పిదప దళితుల ఇళ్లపై పడి దాడి చేశారు. గ్రామంలో ఎవరు కట్టక పోయిన దళితులైన మీరు వైసిపి జెండాలు కట్టుతారా అంటు రాళ్లతో, కర్రలతో విసక్షనారహితముగా దాడి చేశారు. ఈ దిడిలో నరసింహులు, ఎసన్న, దానమ్మ మరో ఇద్దరికి తీవ్ర గాయలు అయ్యాయి. వీరందరిని నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మాకు రక్షణ కల్పించాలని వారు జిల్లా యస్‌పిని కోరారు.

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజనం

**వెల్దుర్తి, జనవరి3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత ్వం ఇంటర్ మీడియట్ విద్యార్థులకు డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకాన్ని వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల4న శనివారం ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ కె.నాగభూషణంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్నభోజనం లేక ఇబ్బందులు పడేవారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోడుమూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు

**కోడుమూరు, జనవరి 3, ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించేందుకు శుక్రవారం ఉదయం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబులు కోడుమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు మృతుడు రామగోవిందు కుమారుడు రవితేజ, కూతూరు రేణుక, సోదరుడు రాంబాబులను ఓదార్చారు. మృతుడు రామగోవిందు స్వంత గ్రామం వెల్దుర్తి మండలం గంటుపల్లి గ్రామానికి చెందిన వాడు. గంటుపల్లిలో గోవిందుకు ఉన్న పరిచయాలతో మంచి పేరును సంపాదించుకున్నారు. ఈ మృతి వార్త తెలుసుకున్న వారంతా కోడుమూరులో జరిగే పోస్టుమార్టం దగ్గరకు మృతులైన దంపతుల చివరి చూపు చూసేందుకు భారీగా బంధువులు ,గ్రామస్థులు తరలొచ్చారు. మృతుడు పత్తికొండ నియోజకవర్గంకు చెందిన వారు కావడంతో మృతుని చూసేందుకు పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మృతుని కుమారుడు, కూతురు, సోదరులను ఓదార్చారు. అధైర్యపడకండి మేమున్నామని భరోసా ఇస్తూ ప్రమాద సంఘటనపై ఆరాతీసి ప్రభుత్వ పరంగా అందే సహాయ సహకారాలు అందిస్తామని హామిచ్చారు. పెద్దలు లేరని దిగులెందుకు అండగా మేమున్నామని, మీకు ఎలాంటి కష్టం వచ్చినా .. తమ వద్దకు రండని వారికి ధైర్యం ఇచ్చారు. గోవిందు ప్రభుత్వం ఉద్యోగం చేస్తూన్నా అన్న ఎన్టీఆర్‌పైన, తెలుగుదేశం పార్టీపైనే చూపిస్తున్న అభిమానంతో పాటు అందరికి మంచివాడిగా దగ్గరయ్యారని, ఆలాంటి మంచి వ్యక్తి లేక పోవడం తీరని లోటన్నారు. అనంతరం వారు పోస్టుం చేసే డాక్టర్లుతో మాట్లాడారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వెంట కోడుమూరు టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్, గంగాధర్, ఇ.రవీంద్రగౌడ్, బడెసాగౌడ్, నారాయణ, బ్రీటీష్‌రాముడు, అయ్యప్ప, హనుమంతప్ప, ఎల్లప్పనాయుడు, మునుస్వామి, కర్నూలు లాయర్ హరినాథ్‌చౌదరి, స్నేహితులు నర్రానాగేశ్వరరావు, టెలికాం అధికారులు రాఘవేంద్ర, పత్తికొండ ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ కె.యి రాంబాబులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి



**ఆదోని, జనవరి 3, ప్రభాతవార్త :** పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నీలకంఠప్ప సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నీలకంఠప్ప, ఉపాధ్యక్షులు బసవరాజ్‌స్వాములు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మొదటిసారి మహిళలకు విద్యాబ్యాసం గురించి తానే ఉపాధ్యాయునిగా మారి మహిళా పాఠశాలలు, దళిత వాదులలో ప్రారంభించిన మొట్టమొదటి మహిళ అన్నారు. సావి త్రిభాయి పూలే 1831మహారాష్ట్రలో జన్మించారన్నారు. బాల్యవిహాలు, సతీసహగమనంకు వ్యతిరేకంగా పోరాడి సమాజాన్ని చైతన్యం చేశారన్నారు. చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు మల్లేశ్వరరావు, డియర్ ఆంజనేయులు, కుమార్ స్వామి, సాయినాథ్, మురళీధర్‌గౌడ్, కృష్ణ, రసాల గోవిందరావు, జమీర్, రామాంజి, దాదాభాష, నాగభూషణం, నారాయణరెడ్డి, రాజు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసులు

– కార్యకర్తలకు అండగా ఉంటా
– గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
– వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి అర్ధగేరి శ్రీనివాసులు

**హాలహర్వి, జనవరి03, ప్రభాతవార్త;**



కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శిగా అర్ధగేరి శ్రీనివాసులు నియమితులయ్యారు. వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో అనుబంధ విభాగాల్లో పలువురికి పదవులు వచ్చాయి. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని పార్టీ కార్యకర్త లకు ప్రాతినిధ్యం కల్పిస్తూ శుక్రవారం వైఎస్సార్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అందులో హాలహర్వి మండలం అర్ధగేరి గ్రామానికి చెందిన శ్రీనివాసులకు పార్టీ అధిష్టానం జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా అర్ధగేరి శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విరూపాక్షి తనకు సముచిత స్థానం కల్పించారన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన ఎంపికకు కారణమైన వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విరూపాక్షికి

# రైతులు విధిగా ఈకెవైసీ చేయించుకోవాలి : సహకార సంఘం సిఈఓ రబ్బాని

**నందికొట్కూరుటౌన్, జనవరి 3, ప్రభాతవార్త :** సహకార సంఘాల్లోని రైతులు, ఖాతాదారులు విధిగా ఈకెవైసి చేయించుకోవాలని నందికొట్కూరు సహకార సంఘం సిఈఒ రబ్బాని తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రబ్బాని మాట్లాడుతూ వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక, పంట రుణాలు తీసుకున్న రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాల రాయితీలు పొందాలంటే రైతులు ఈకెవైసీ చేయించుకుని ఉండాలన్నారు. ఈకెవైసీ చేయించుకున్న రైతులు మాత్రమే రానున్న సహకార సంఘాల ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం పొందుతారన్నారు. ఈకెవైసీ చేయించుకోని రైతులు సహకార సంఘాల ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కోల్పోతారన్నారు. అదేవిధంగా కొణిదేల, నాగటూరు, బిజినవేముల గ్రామాల రైతులు తాము పండించిన పంటలు నిల్వ చేసుకునేందుకు నందికొట్కూరు వ్యవసాయ పరపతి సంఘం నుంచి గోడౌన్ సౌకర్యం కలదని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50వ స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభం

: ముఖ్య అతిధులుగా హజరవుతున్న ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
: పూర్వ విద్యార్థుల కలయికతో కళాశాల ఆవరణంలో సంబరాలు
: వివిద సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాకారులకు బహుమతులు



**ఆత్మకూరు, జనవరి03, ప్రభాతవార్త:** 50 సంవత్సరాల వసంతాలు పూర్తి చేసుకోని నేడు ఎందరో విద్యార్థుల జీవిత భవిష్యత్ తీర్చిదిద్దిన ప్రభుత్వ జూనియర్ కళాశాల 50వ స్వర్ణోత్సవ వేడుకలను నేటి నుంచి ఆత్మకూరు పట్టణంలో రెండు రోజుల పాటు పూర్వ విద్యార్థుల కలయికతో కళాశాల ఆవరణంలో సంబరాలను పెద్ద ఎత్తున్న నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హజరవుతున్నారు. విద్యార్థులతో వివిద సంస్కృతిక కార్యక్రమాలు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, కళాశాల చరిత్రపై పూర్వ విద్యార్థుల ప్రసంగాలు, కోలహాలంగా సంబరాలను నిర్వహించుకుంటున్నారు. 1984 - 79 సంవత్సరం మద్యలో చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయికతో పలు ప్రముఖ పూర్వ విద్యార్థులు కలవనున్నారు. గత నెల రోజుల పాటు ఈ ఏర్పాట్లు నిర్వహించుకోవడంతో శుక్రవారం రాత్రి విద్యుత్ దీపాలతో ఆత్మకూరు జూనియర్ కళాశాల నూతన కళాశాలగా పట్టణ ప్రజలకు కొత్త హంగులతో కనిపించడంతో హర్శం వ్యక్తం చేస్తున్నారు.